ప్రజాశక్తి

మంగళవారం 17 అక్టోబర్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

రబీకి పొంచి ఉన్న నీటి కొరత



- జొన్న, మొక్కజొన్న సాగు వద్దని అధికారుల సూచన
- సాగుపై రైతుల్లో అయోమయం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ ఏడాది రబీ సాగుకు రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. వేర్వేరు కారణాల వల్ల ఖరీఫ్‌లో ఏ పంట వేయలేక ఖాళీగా ఉన్న భూముల్లో రబీ సాగుకు సమాయత్తమైన రైతులకు వర్షాభావం సమస్యగా మారింది. ఏ పంటలు వేయాలో పాలుపోక సతమతమవుతున్నారు. అపరాలు మినహా ఇతర ఆహార ధాన్యాలు, నూనెగింజలు, వాణిజ్య పంటలను సాగు చేసే పరిస్థితి లేదు. గుంటూరు జిల్లాలో దాదాపు 90 వేల ఎకరాల్లో ఏ పంటలు వేయక ఖాళీగా ఉన్న భూముల్లో జొన్న, మొక్కజొన్న సాగుకు రైతులు ఉపక్రమించగా అధికారులు వేరే పంటలు సాగు చేసుకోవాలని సూచిస్తున్నారు.

పులిచింతలలో నీటి నిల్వలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఖరీఫ్‌లో ఇంకా 16 టీఎంసీలు డెల్టాకు అవసరం. ప్రస్తుతం ఉన్న 30 టీఎంసీలు కేవలం వరి పంటను కాపాడుకునేందుకు సరిపోతాయని, తరువాత తాగునీటికి కూడా ఇబ్బంది వస్తుందని అందువల్ల పూర్తిగా ఆరుతడి పంటలే వేసుకోవాలని జలవనరుల శాఖ అధికారులు స్పష్టం చేశారు. దీంతో రైతులు మినుము, పెసర సాగుకు పూర్తిగా మొగ్గు చూపడం లేదు. పల్నాడు జిల్లాలో దాదాపు 2.45 లక్షల ఎకరాల భూమి ఖాళీగా ఉంది. ఇప్పటికే సాగు చేసిన వరి, మిర్చి, పత్తి, కంది తదితర పంటలను కాపాడుకునేందుకు నీరు వస్తుందా? రాదా? అనే సంశయంలో ఉన్న రైతులు రబీ సాగుపై ముందుకు వెళ్లలేకపోతున్నారు. పల్నాడు జిల్లాలో రబీలో ప్రధానంగా జొన్న, మొక్కజొన్న సాగు చేస్తారు. ఈసారి కూడా ఇందుకు రైతులు సిద్ధమైన నేపథ్యంలో అధికారులు చేస్తున్న హెచ్చరికలతో రైతులు వెనక్కి తగ్గుతున్నారు. అక్టోబరు చివర వారం నుంచి నవంబరు రెండో వారంలోగా తుపాన్లు ఏమైనా సంభవిస్తే కొంత వరకు వర్షాభావం తొలగిపోవచ్చునని భావిస్తున్నారు. రానున్న నెల రోజుల్లో తుపాన్లు రాకపోతే మాత్రం ఈ ఏడాది రబీ సాగుకు కూడా తీవ్ర ఇబ్బందులు తప్పకపోవచ్చునని అధికారులు అంగీకరిస్తున్నారు.

2003లో ఏర్పడిన కరువు పరిస్థితులు 20 ఏళ్ల తరువాత మళ్లీ ఏర్పడ్డాయని పల్నాడు ప్రాంత రైతులు చెబుతున్నారు. ఖరీఫ్‌లో వెంటాడిన కష్టాలే రబీ సీజన్‌లోనూ పునరావృత్తం అవుతుండటంతో రైతులకు ఎటూ పాలుపోవడం లేదు. ఇప్పటికే జిల్లాలో 15 రోజులుగా వర్షాల్లేవు. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి, మిర్చి, పత్తి, కంది,పసుపు పైర్లకు చాలినంత నీటి లభ్యత లేక దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు జిల్లాల పరిధిలో ఖరీఫ్‌లో ఏ పంట వేయని 3.45 లక్షల ఎకరాల్లో రబీ సాగు ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవంగా రెండు జిల్లాల పరిధిలో వరి కోతలు పూర్తయిన తరువాత రబీ పంటలుగా జొన్న, మొక్కజొన్న సాగు చేయడం అనవాయితీ. ఈ ఏడాది డెల్టాలో వరి సాగు చేసిన ఐదు లక్షల ఎకరాల్లో జొన్న, మొక్క.జొన్న కాకుండా మినుము,పెసర వేసుకోవాలనే సూచనలను ఎంత వరకు ఆచరణ సాధ్యం అవుతాయనేది చర్చనీయాంశంగా మారింది.

తెనాలి మున్సిపల్ ఇన్‌ఛార్జి చైర్మన్‌గా హరిప్రసాద్

ఖలేదానసీం రాజీనామాను అమోదించిన కౌన్సిల్

2 పేజీ



మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

హైలెవల్ ఛానల్ పనులు పూర్తి చేయాలి

కాల్వ కట్టల సుందరీకరణ కోసం పేదలను తరలిస్తారా ?

ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తారా? ఖబడ్దార్

ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

5లో

సాగునీటి విధానంపై స్పష్టంగా ప్రకటించాలి

పల్నాడు జిల్లాలో పలు ప్రాంతాల్లో కొనసాగిన సిపిఎం పాదయాత్రలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి



ఎల్.గార్లపాడులో జెండావిష్కరణ

సాగునీటి విధానంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో పోరుయాత్ర చేపట్టిన పాదయాత్రను మండలంలోని లక్కరాజు గార్లపాడులో సోమవారం ప్రారంభించారు. తొలుత ఎర్రజెండాను ఎగురువేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతులు ఆకాశం వైపు, సాగర్ కాల్వ వైపు

2లో

బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు



క్యాండిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్, పాల్గొన్న అధికారులు, సిబ్బంది

బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన, అవగాహనపై స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి మూడుబొమ్మల సెంటర్ వరకూ సోమవారం రాత్రి కొవ్వొతులతో ర్యాలీ చేశారు. ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్.. బాల్య వివాహాల నిర్మూలనపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతనెలలో జీవో 39ను విడుదల చేసిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కాలేజీల్లో కాకుండా బడిబయట వున్న పిల్లల తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఇందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన వ్యవస్థ వుందన్నారు. సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఎన్‌జివోలు వంటి పటిష్టవంతమైన మానవ వనరులు ఉన్నాయని, వారందర్నీ భాగస్వామ్యులను చేసుకుంటూ బాల్య వివాహాల నిర్మూలన పటిష్టంగా చేపడుతున్నామని వివరించారు. గత నెలలో ఆరు బాల్య వివాహాలు, అంతకు ముందు నెలలో నాలుగు బాల్య వివాహాలను నిరోధించినట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండని స్త్రీలకు, 21 ఏళ్లు నిండని పురుషులకు వివాహం జరిగితే శారీరక, మానసిక సమస్యలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ప్రమీలా, సభ్యులు రాజకుమారి, దుర్గాభవాని, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సమీర్ కుమార్ పాల్గొన్నారు.



బాల్య వివాహాల నిర్మూలనపై పోలీసుల ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : బాల్య వివాహ రహిత భారతదేశం, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ప్రచారంలో భాగంగా పల్నాడు జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో సోమవారం ప్రతిజ్ఞ చేశారు. అదనపు ఎస్పీలు రాఘవేంద్ర, చంద్రశేఖర్, రామచంద్రరాజు, ఏఆర్ డీఎస్పీ చిన్నకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.



సమీక్షలో జిల్లా కలెక్టర్ శివశంకర్, ఇతర అధికారులు

వచ్చే నెల నాటికి బోర్డులు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సైన్ బోర్డుల ఏర్పాటును వచ్చేనెల నాటికి పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో సోమవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్లను త్వరితగతిన మంజూరు చేయలని చెప్పారు. జిల్లా టాస్క్ ఫోర్క్ ఆన్ చైల్డ్ లేబర్ కమిటిలో ప్రతి ఒక్క శాఖ నుండి ఒకరు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన లబ్ధిదార్లకు బ్యాంకు ఖాతాలు లేకుంటే వెంటనే తెరిపించాలన్నారు. పశు గణను వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ ఇకెవైసిని సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు.



నీటి మళ్లింపు పరిశీలన

ప్రజాశక్తి-సత్తెనపల్లి : తాగు అవసరాల కోసం నీటిని విడుదల చేసిన నేపథ్యంలో గుంటూర్ రోడ్డులోని ప్రధాన బ్రాంచ్ కెనాల్ నుండి పట్టణంలోని రక్షితనీటి చెరువులోని ఎస్ఎస్ ట్యాంక్‌కు ర్యాపిడ్ ఫిల్లింగ్ ద్వారా నీటిని మళ్లిస్తున్నారు. పనులను మున్సిపల్ కమిషనర్ కె.షమ్మి సోమవారం పరిశీలించి అధికారులతో మట్లాడారు. సమస్యలేమీ లేకుండా మోటార్ల ద్వారా నీటి మళ్లింపు నిర్విరామంగా పూర్తి చేయాలని చెప్పారు. పరిశీలనలో ఎఇ సాగర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ సారథి ఉన్నారు.



డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

లప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జూలైలో నిర్వహించిన డిగ్రీ కోర్సుల రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను సోమవారం విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు. బిఎ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బిఎ (ఓఎల్) కోర్సుల ఫలితాలు విడుదల చేసినట్లు వీసీ తెలిపారు. ఈ పరీక్షలకు 15,656 మంది హాజరు కాగా 11040 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఏసీఇ రెడ్డి ప్రకాష్‌రావు తెలిపారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. రీవ్యాల్యువేషన్ కోసం ఈనెల 30లోగా ఒక్కొక్క పేపర్‌కు రూ.1240, జిరాక్స్ కాపీలు, పర్సనల్ వెరిఫికేషన్‌కు ఒక్కొక్క పేపర్‌కు రూ.1700 చెల్లించి కో-ఆర్డినేటర్‌కు దరఖాస్తులు అందేలా పంపాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, యూజీ పరీక్షల కో-ఆర్డినేటర్ సంధ్య కోలే, పీజీ పరీక్షలకు కో-ఆర్డినేటర్ ఉదయ్ కుమార్, నూటా అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

తెనాలి మున్సిపల్ ఇన్‌ఛార్జి చైర్మన్‌గా హరిప్రసాద్



ఎమ్మెల్యేను కలిసి సత్కరిస్తున్న హరిప్రసాద్... ఇన్‌ఛార్జి చైర్మన్‌ను సత్కరిస్తున్న కౌన్సిలర్లు, ప్రముఖులు



చైర్మన్ స్థానంలో మాలేపాటి హరిప్రసాద్

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. చైర్‌పర్సన్‌గా సయ్యద్ ఖలేదా నసీం రాజీనామా చేసిన నేపథ్యంలో సోమవారం సమావేశానికి ఆమె గైర్హాజరయ్యారు. సీనియర్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ సమావేశాన్ని నడిపిస్తారని మున్సిపల్ మేనేజర్ అప్పలరాజు ప్రకటించారు. హరిప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి అజెండాలోని 12వ అంశమైన సయ్యద్ ఖలేదా నశీం రాజీనామా, ఇతర అంశాలనూ ఆమోదించారు. సీనియర్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ ఇన్‌చార్జి చైర్మన్‌గా వ్యవహరిస్తారని కమిషనర్ ఎం.జస్వంతరావు ప్రకటించగా ఆ స్థానంలో ఆయన కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇన్‌చార్జి చైర్మన్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యుల సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కౌన్సిల్ సభ్యులు, అధికారులు ఆయనను శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, మున్సిపల్ ఇంజనీర్ కె.శివనాగమల్లేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యేను వైసిపి కార్యాలయంలో హరిప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్లు పేరం సంజీవరెడ్డి, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హరిప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కృష్ణా డెల్టాకు నీరివ్వడంలో విఫలం : నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పట్టిసీమ, పులిచింతల జలాశయాల నుంచి కృష్ణాడెల్టాకు నీరు ఇవ్వడంతో ప్రభుత్వం విఫలమైందని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం గుంటూరులోని జనసేన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం అనాలోచిత విధానం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కుదేలు అవుతున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎక్కువ మంది ఉపాధి పొందుతున్న వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై సిఎంకు అవగాహన లేదన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో దాదాపు 4 లక్షల ఎకరాలకు సకాలంలో నీరందక పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. పులిచింతల, పట్టిసీమ నీరును ఉపయోగించుకోలేకపోతున్నారన్నారు. నీటిపారుదల శాఖపై సిఎంకు పట్టు లేకపోవడంతో రైతులు రోడ్డున పడ్డారని, వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయారని అన్నారు. గత నాలుగేళ్లలో పంట కాల్వలకు కనీస మరమ్మతులకు నిధులు ఇవ్వలేదన్నారు. చివరి ఆయకట్టుకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పట్టించుకోవడం లేదన్నారు. విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఏర్పాటు చేసి రూ.13 లక్షల కోట్ల ఒప్పందాలు చేసుకున్నామని ప్రభుత్వం ప్రకటిచిందని, అయితే ఇంత వరకు పెట్టుబడులు ఎన్ని వచ్చాయని నిలదీశారు.



మండలి విప్‌గా బాధ్యతలు స్వీకరించిన అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పదవులు అలంకారప్రాయం కాదని శాసన మండలిలో ప్రభుత్వ విప్‌గా నియమితులైన లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. విప్‌గా సోమవారం ఆయన శాసన మండలిలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు.





సత్తెనపల్లి పట్టణం, ముప్పాళ్ల మండలం మాదలలో పాదయాత్రల్లో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సాగునీటి విధానంపై స్పష్టంగా ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్నారని, ఇప్పటికే వరి పూర్తిగా ఎండిపోగా పత్తి, మిర్చి పైర్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన సాగునీటి విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామనే కేంద్రంలోని బిజెపి హామీనిచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేసిందని అన్నారు. అన్ని పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రైతులకు రుణవిముక్తి చట్టం చేయాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపును ఆపాలని, నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, కార్మికులకు స్కీమ్ వర్కర్స్‌కు కనీస వేతనం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ అనేక గ్రామాల్లో తాగునీరు సమస్య అధికంగా ఉన్నట్లు ప్రజలు పాదయాత్ర దృష్టికి తెచ్చారన్నారు. పంటలను కాపాడుకోవడానికి రైతులు కాల్వల్లోని నీటిని పొలాలకు పెట్టుకుంటుంటే కేసులు పెడతామంటూ అధికారులు బెదిరించడం దుర్మార్గమని అన్నారు. కంటెపూడి ఎస్టీ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని, లక్కరాజు గార్లపాడు, కొమెరపూడి, గ్రామాల్లో జగనన్న ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. కట్టవారిపాలెంలో డొంక రోడ్లను వెయ్యకపోవడం వల్ల గ్రామ ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వి.తులసీరామ్, ఆర్.పూర్ణచంద్రరావు, శివయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పెద్దిరాజు గేయాలు ఆలపించారు.

సత్తెనపల్లి పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని, అధికంగా వస్తున్న విద్యుత్తు బిల్లులను సవరించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు డిమాండ్ చేశారు. పట్టణంలో సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి పాదయాత్ర నాలుగో రోజైన సోమవారం మాస్టియన్‌పేట, సుగాలి కాలనీ, రంగా కాలనీ, సొసైటీ ఏరియ, అంబేద్కర్ నగర్‌లో కొనసాగింది. నెలల తరబడి మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదని, దుర్వాసన, దోమలతో అల్లాడుతున్నామని మాష్టియన్‌పేట ప్రజలు పాదయాత్ర ఎదుట వాపోయారు. రెండ్రోజులకోసారి తాగునీటిని సరఫరా చేస్తున్నా అవి కూడా సరిగా రావడం లేదన్నారు. విద్యుత్ బిల్లులు రెట్టింపు వస్తున్నాయని, చెల్లించలేకపోతున్నామని చెప్పారు. పాదయాత్రలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు జి.మల్లీశ్వరి, కె.శివదుర్గారావు, డి.ఉమామహేశ్వరరావు, నాణిక్య నాయక్ ఎ.వెంకటనారాయణ, రాజ్‌కుమార్, జ్యోతి, రమాదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ : మండలంలోని మాదలలో సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలను నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడుతూ డ్రెయినేజీలు నిర్మించినా మురుగును తొలగించడం లేదని, దీంతో ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో జి.జాలయ్య, కె.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి, కె.నాగేశ్వరరావు, సైదాఖాన్, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



నీటి కోసం ఎస్ఇ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పొలాలకు సాగునీరు ఇవ్వాలని గుంటూరులోని నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని రైతులు మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. డెల్టా ప్రాంతంలో నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులకు నీళ్లు ఇచ్చి పంటలను కాపాడాల్సిన బాద్యత లేదా? అని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారాల అలసత్వం కారణంగా రైతులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వచ్చి సరైన సమాధానం చెప్పే వరకూ కదిలేది లేదు అని ఈ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇరిగేషన్ అధికారులు వచ్చి హామీ ఇచ్చాకే ఆందోళన విరమిస్తామన్నారు. చివరికి నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వచ్చి కాల్వలకు నీరు ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మీరు వెళ్లి నీరు లేక దెబ్బతిన్న పొలాలను చూసి ఆ పొలాలకు నీరు వచ్చే దిశగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోతే వీధి పోరాటాలకైన సిద్ధమవుతామని రైతులు, నాయకులు హెచ్చరించారు.

ఎస్పీ 'స్పందన'కు ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు సిటి

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం స్పందన ఫిర్యాదులను అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డిఎస్పి ప్రకాష్ బాబు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు ఆర్థికపరమైన అంశాలతో పాటు ఇతర సమస్యలైన సైబర్ సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

రౌడీ షీటర్ పై చర్యలు తీసుకోండి

మాజీ రౌడీ షీటర్ జాకీర్ హుస్సేన్‌పై చర్యలు తీసుకోవాలని సుమారు బీసీ సేన, మాల మహానాడు, మైనార్టీ సేన సంఘాల నాయకులు, సభ్యులు సుమారు 100 మంది ఎస్పీ ఆఫీసుకు ర్యాలీగా వచ్చారు. జాకీర్ హుస్సేన్, అతని కుటుంబ సభ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పెదకాకాని మండలం, లూథర్ గిరి కాలనీకి చెందిన దళిత యువకుడు లింగంగుంట్ల నవీన్ ఫిర్యాదు చేశాడు. బాజీ నగర్‌లోని తన ఇంటిని శుభ్రం చేసుకోవడానికి తన మామయ్య సంగుల మైఖేల్ గత నెల 27న ఇంటికి పంపి కొంత సమయానికి తాను కూడా వెళ్లినట్లు తెలిపాడు. అదే ప్రాంతానికి చెందిన మాజీ రౌడీషీటర్ జాకీర్ హుస్సేన్, తన కొడుకు గఫూర్, కుటుంబ సభ్యులు దిల్ దర్, కుల్సాంబి అక్కడకు చేరుకొని ఆ ఇంటిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశాడని ఫిర్యాదు తెలిపారు. అంతటితో ఆగకుండా కుల పరమైన దూషణ చేస్తూ, చంపేస్తానని బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. ఈ విషయమై పెదకాకాని సిఐ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు. నవీన్ తో పాటు బీసీ సేన ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు సొంటి నాగరాజు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ మైనార్టీ సేన అధ్యక్షుడు ఆసిఫ్ భాషా ఉన్నారు.



న్యాయం చేయండి



శాంతి నగర్ 2వ లైన్ కు చెందిన తోకల ఫ్రాన్సిస్, 2019 లో యస్ సి కార్పొరేషన్ ద్వారా పొందిన కారును జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో బుక్ డిపో మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న వనమా వజ్రబాబుకు కాంట్రాక్టు పద్ధ తిలో అప్పగించాడు. కారు అప్పగించే ముందు రూ.2లక్షల 50 వేలు ఇచ్చి తీసుకున్నారని, మిగతాది ఈఎంఐ రూపంలో కార్పొరేషన్ కు కడతానని చెప్పడంతో, వారి మాటలు నమ్మి మోసపోయానని బాధితుడు ఫిర్యాదు చేశాడు. వజ్రబాబు ఇప్పటి వరకు 2 వాయిదాలు మాత్రమే చెల్లించాడని, రూ.5 లక్షల 89 వేలు చెల్లించాలని ఎస్సీ కార్పొరేషన్ ష్యూరిటీగా ఉన్న వ్యక్తికి నోటీసులు ఇస్తూ వత్తిడి చేయడంతో డబ్బులు కట్టడం లేదనే విషయం బయట పడిందని అన్నారు. వజ్రబాబును అడిగితే కార్పొరేషన్ కార్లకు డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని ఏదైనా జరిగితే తాను చూసుకుంటా నంటూ మాట దాటేస్తున్నాడని, గట్టిగా అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు. ఈవిషయమై గతంలో అరండల్ పేట పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, వజ్ర బాబు నుండి డబ్బులు ఇప్పించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

అనుమతి లేకుండా పొలం దున్నారు

తన అనుమతి లేకుండా తన పొలాన్ని దున్నాడని, ఇదేంటని అడిగితే తనతో పాటు తన కొడుకు పై దౌర్జ న్యానికి దిగిన వారిని శిక్షించాలని చేబ్రోలు మండలంలోని నారాకోడూరుకి చెందిన రదపెద్ద సుబ్బారావు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వారసత్వ భూమిలో సర్వే నెం.438/2, దస్తావేజు నెం.299/1982లో తన తమ్ముడైన ఆరుదల నాగార్జునతో ఎప్పటి నుండి వివాదం కొనసాగుతోందని, ఈ నెల 17న ట్రాక్టరుతో నా తమ్ముడు కొడుకు ఆరుదల నాగార్జున, దాన బోయిన నాగబాబులు పొలాన్ని అనుమతి లేకుండా దున్నినట్లు చెప్పారు. ఈ విషయమై అడిగినందుకు తమను కర్రలతో కొట్టబోయి చంపుతానని బెదిరిస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు.

డాక్యుమెంట్స్‌మిస్సింగ్ సర్టిఫికెట్ ఇప్పించండి

సంగడిగుంట రెడ్ల బజార్‌లోని తన ఇంటికి సంబంధించిన ధ్రువపత్రాలను రెండు వారాల క్రితం ఆటోలో వస్తు పోగొట్టుకున్నానని, ఈ విషయమై లాలాపేట పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని సుందరయ్య కాలనీకి చెందిన టి.గోపాల్ రెడ్డి ఫిర్యాదు చేశారు. పొజిషన్ సర్టిఫికెట్, అడంగల్, ఈసీ, పార్టిషన్ అగ్రిమెంట్ వంటి డాక్యుమెంట్లు పోయాయని చెప్పారు. డాక్యుమెంట్స్ మిస్సింగ్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

రుణాలిప్పిస్తామని రూ.40 లక్షలకు టోకరా

మోక్ష కో క్రెడిట్ సంస్థ లోన్లు ఇస్తామని చెప్పి ముందస్తు ఈఎంఐల కింద రూ.40 లక్షలు కట్టించుకొని, కంపెనీకి చెందిన వ్యక్తులు ఉడాయించారని తెనాలికి చెందిన ఝాన్సీ ఫిర్యాదు చేశారు. వాట్సాప్ లో వచ్చిన మెసేజ్ ద్వారా నెలకు రూ.35 వేల జీతంతో క్రెడిట్ అడ్వైజర్ ఉద్యోగం అంటూ ఐడి కార్డులు ఇచ్చా రని, వారి మాటలను నమ్మి పరిచయం ఉన్న వాళ్లతో అడ్వాన్స్ ఈఎంఐల కింద రూ.40 లక్షల వరకు కట్టించినట్లు తెలి పింది. సంస్థపై నమ్మకం కల్పిం చేందుకని ఇద్దరికీ లోన్లు ఇచ్చారని, మిగతా వారికి కూడా ఇవ్వాలని అడుగుతున్న క్రమంలో వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారని, వాళ్లు ఇచ్చిన బ్యాంకు చెక్కులు కూడా బౌన్స్ అవుతున్నాయని చెప్పారు. రూ. 40 లక్షలను విశాఖ పట్నం బ్రాంచ్ హెచ్‌డిఎఫ్‌సి, అకౌంట్ నెంబర్ 502000 77503959 కు జమ చేశానని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	23,135
మిర్చి ఎగుమతి	:	21,142
మిర్చి నిల్వ	:	9,209

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 24,000
నెం.5	14,000 - 23,000
273	18,400 - 20,000
341	10,000 - 21,000
నాన్ ఎసి	
తేజ	10,000 - 23,500
బడిగి	10,000 - 26,000
దేవనూరు డీలక్స్	15,000 - 21,000
తాలుకాయలు	6,000 -14,500
ఎసి	
334	12,000 - 23,000
నెం.5	10,000 -19,200
341	14,000 - 21,500
తేజ	11,000 - 23,600
బడిగి	10,000 - 24,000
తాలుకాయలు	6,500 -13,000

సాగర్ కాలువలో యువకుడు గల్లంతు



ప్రజాశక్తి-ఈపూరు: నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలు వలో యువకుడు గల్లంతైన సంఘటన మండలంలోని ఊడిజర్ల గ్రామ సమీ పంలో సోమవారం జరిగింది. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం సర్వా యిపాలెంకు చెందిన ఆంద్రా ప్రవీణ్ (25) ఊడిజెర్లలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. కాలనీలో సహచర మిత్రులతో కలిసి సమీపంలో ఉన్న సాగర్ కుడి ప్రధాన కాలువలో ఈతకు వెళ్లారు. ఈత రాక పోవడంతో కొద్దిసేపు ఒడ్డునే ఉండి ఉత్సాహంతో ఈత కొట్టేందుకు కాలువలో దూకి గల్లంతయ్యాడు. తోటి ఈత గాళ్ళు పట్టుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేదు. ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

పేరుమార్పు

నేను ఆర్ల సూరమ్మ, భర్త : ఆర్ల జగపతిరావు, నివాసం : డోర్ నెం. 3-38, వెంకటపాలెం, తుళ్ళూరు, గుంటూరుజిల్లా. నా పూర్వపు పేరు ఆర్ల సూరమ్మ, ఇప్పుడు సవరణ చేయగా (కొత్తపేరు) ఆర్ల గౌరి, భర్త: ఆర్ల జగపతిరావు గా మార్పు చేయటం జరిగింది. ఆధార్ మరియు భవిష్యత్ సవరణల కొరకు.

దస్తావేజులు పోయినవి

పెదకూరపాడు మండలం హుస్సేనగరం గ్రామానికి చెందిన పుట్ట అనంతలక్ష్మి రామాపురం గ్రామ సర్వేనెంబర్ 150/2సి. 1-64 సెంట్లు సంబంధించి దస్తావేజు నెం1035/2009 గల దస్తావేజు హుస్సేన్ నగర్ నుంచి పెదకూరపాడు గ్రామం బస్సులో వెళుతుండగా ఒరిజినల్ పోయినవి సదరు దస్తావేజులు దొరికినచో ఈ నెంబర్ 8897202979 కు తెలియజేయగలరు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GUDIVADA
HMOP NO 75/2023

Between:-
Neelisetty Naga Teja ... Petitioner
And
Appala Venkata Siva Naga Anjani Lakshmi Alekhya, D/O Gopal Krishna R/o D.No. : 17-4-13, Vaishnavi Sadan SPP Road Ponnur-Guntur Dist .... Respondent.

ఈ నెంబరు O.P. ని Divorce నిమిత్తం దాఖలు చేసి యున్నాను. పై Court వారు సదరు Respondent అయిన Appala Venkata Siva Naga Anjani Lakshmi Alekhya అనువారికి ఎన్ని సార్లు Court ద్వారా Notice లు పంపించిన కావాలని అందుకొనక పోవుటచే పై Court వారు ది. 10-10-2023 Paper Publication Order Pass చేసి యున్నారు. సదరు Respondent ది 7-11-2023 తేదీన ఉదయం 10:30 ని॥ లకు పై కోర్టులో స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల వారి పరోక్షమున O.P తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది..

వాయిదా 7-11-2023

డా॥డి.వి.రమణారెడ్డి
పి.శ్రీనివాసరావు
అడ్వకేట్స్, విజయవాడ

మహారాజశ్రీ నర్సరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. No. 62/2023

బిట్వీన్ :
గాలి కృష్ణారావు ... పిటీషనర్
వర్సెస్
దెనుకొండ కోటిలింగరాజు వగైరాలు ... రెస్పాండెంట్స్

నోటీసు

టు,
ఆర్1 : దెనుకొండ కోటిలింగరాజు, తండ్రి : చిన వెంకటేశ్వరరాజు, ఆర్/ఓ, డోర్ నెం. 10-113/1, సాలిపేట, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా.
ఆర్2 : తాటి అంజమ్మ, భర్త : సుబ్బారావు (లేటు), ఎడ్లపాడు గ్రామం, నాదెండ్ల మండలం, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా.
ఆర్3 : మండలనేని వెంకటేశ్వరమ్మ, భర్త : శ్రీనివాసరావు, రెడ్లబజారు, శివాలయం వీధి, నుదురుపాడు, ఫిరంగిపురం మండలం, సత్తెనపల్లి.
ఆర్4 : పోతురాజు నాగేశ్వరరావు, తండ్రి : బ్రహ్మారావు, వ్యవసాయం, ఆర్/ఓ సంకురాత్రిపాడు, ఫిరంగిపురం మండలం, సత్తెనపల్లి.
ఆర్5 : గంధం సైదులు, తండ్రి : వెంకటేశ్వర్లు, ఆర్/ఓ డోర్ నెం.8-43, లాల్‌పురం, పట్నంబజారు, గుంటూరు.
ఆర్6 : అఫిషియల్ రిసీవర్, జిల్లా కోర్టు, కాంపౌండు, గుంటూరు.

పై నెంబరు గల ఐ.పి.లో మీరు రెస్పాండెంట్స్ అయి వున్నారు. సదరు కేసులో మీకు శ్రీ కోర్టువారు పేపరు నోటీసు ద్వారా ఆర్డరు వేసినారు. సదరు కేసు ది. 19-10-2023వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరుస్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ ది. 19-10-2023వ తేదీన ఉదయం 10-00 గం.లకు హాజరై మీ వాదన ఏమైనా వుంటే శ్రీ కోర్టువారికి తెలుపగలరు. అలాచేయని యెడల మీ పరోక్షమున సదరు కేసును తీర్మానించగలరని తెలియజేయటమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 19-10-2023
స్థలం : నరసరావుపేట.

ఇట్లు
కె.యన్.వి.ఆర్.సతీష్, అడ్వకేట్,
23-136/1, సాలిపేట,
చిలకలూరిపేట.
సెల్ : 9848222736

బహిరంగ ప్రకటన

మా క్లయింట్స్ అయిన గుంటూరు సిటీ, లాలాపేట, ధన్నాబావి వీధి, డోర్ నెం. 22-11-144 కాపురస్తులు లేటు మారెమళ్ళ హనుమంతరావు గారి కుమారులు 1) వెంకట అశోక్‌కుమార్, 2) విజయశేఖర్ మరియు 3) లేటు మారెమళ్ళ వెంకట రామమోహన్‌రావు గారి వారసుల సూచనల ప్రకారం యావన్మందికీ తెలియచేయునది ఏమనగా, మా క్లయింట్లుకు నాయనమ్మ గారైన మారెమళ్ళ వెంకట రత్నమ్మ భర్త వెంకట కృష్ణయ్య అనువారు చేబ్రోలు (మం) నారాకోడూరు గ్రామంలో డి.నెం. 367లో య. 2-00 శెంట్లు డాక్యుమెంట్ నెం. 998/1937 ది. 08-05-1937 మరియు డి.నెం. 369లో య. 2-01 శెంట్లు డాక్యుమెంట్ నెం. 999/1937 ది. 08-05-1937 భూమిని రిజిష్టర్ విక్రయ దస్తావేజుల దాఖల ద్వారా క్రయం పొంది, సర్వ హక్కులతో అనుభవించుచు మారెమళ్ళ వెంకట రత్నమ్మ గారు మరణించిన తరువాత వారి భర్త గారైన వెంకట క్రిష్ణయ్య గారు కూడా ది. 13-08-1961లో మరణించిన దరిమిలా వారి మరణానంతరం వారి ఏకైక కుమారుడైన మారెమళ్ళ హనుమంతరావు గారికి పైన ఉదహరించిన భూములు సంక్రమించినవి. ఆయన ది. 13.02.1992 మరియు ఆయన భార్య పుష్పవల్లి తాయారమ్మ ది. 18-10-1998 ఇరువురు గతించిన దరిమిలా వారి వారసులైన 1. వెంకట రామమోహనరావు, 2) వెంకట అశోక్‌కుమార్, 3) విజయ్‌శేఖర్ గార్లకు సంక్రమించి వారు మాత్రమే సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. సదరు వెంకట రామమోహనరావు మరియు వారి భార్య జయలక్ష్మి కాంతకుమారి గార్లతో పాటు వారి ముగ్గురు కుమారులలో కృష్ణప్రసాద్ ది. 25-11-2010 మరియు లక్ష్మణకుమార్ ది. 09-02-2021న మరణించియున్నారు. కావున డి.నెం. 367 య. 2.00 శెంట్లకు వెంకట రామమోహనరావు గారి వారసులు మరియు డి.నెం. 369లో య. 2.01 శెంట్లకు వెంకట అశోక్‌కుమార్ మరియు విజయ్ శేఖర్ గార్లకు సదరు భూములకు పట్టాదారు పాస్ పుస్తకములు మరియు రెవిన్యూ రికార్డులు మరియు ఆన్‌లైన్‌లో వారి పేర్లను నమోదు చేయించుకొనుటకు చేబ్రోలు మండల తహశీల్దార్ వారికి అర్జీలు దాఖలు చేసుకొనియున్నారు. కావున సదరు డి.నెంబర్లలోని భూములపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరము వున్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోగా చేబ్రోలు మండల తహశీల్దార్/గ్రామ రెవిన్యూ అధికారి నారాకోడూరు వారికి వ్రాత పూర్వకమైన ఆధారములతో లిఖితపూర్వకముగా తెలియజేయగలరు. అట్లు కానిచో గడువు అనంతరము వచ్చు ఎట్టి క్లయిములు పరిశీలించబడవని తెలియచేస్తు మరియు ఆ భూములపై ఎటువంటి అభ్యంతరములు లేవని నిర్వివాదమైనదిగా పరిగణించి రెవిన్యూ రికార్డులలో మా క్లయింట్‌ల పేర్లను నమోదు చేయించుకొనెదరని తెలియచేయటమైనది.

S.కాలేషా, M.A.షబ్బీర్, అడ్వకేట్స్
నగరంపాలెం, గుంటూరు, సెల్: 99636 75078

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్, కానూరు, విజయవాడలో
F.A.I.A. No. 1171/2023 in F.A.No. 118/2023

బిట్వీన్ :
1)అభినందన హౌసింగ్ ప్రై. లిమిటెడ్., రిప్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్, కొమ్మాలపాటి శ్రీధర్, తండ్రి. లక్ష్మయ్య, 8/2 అరండల్ పేట, గుంటూరు. 2) కొమ్మాలపాటి శ్రీధర్, తండ్రి. లక్ష్మయ్య, నివాస డోర్.నెం.4-24-72/2, 5వ లైను, ముత్యాలరెడ్డి నగర్, గుంటూరు. ...అప్పిలెంట్స్/ఆపోజిట్ పార్టీ
మరియు
1)పి.వి. నారాయణ & వగైరా ....రెస్పాండెంట్స్/కంప్లైనెంట్స్

టు:
ఆర్-1: పి.వి.నారాయణ, తండ్రి.వెంకటరామయ్య, డోర్.నెం. 26-46-78, 3వ లైను, యన్.జి.ఓ.కాలనీ,గుంటూరు సిటీ.
ఆర్-2: వి.ప్రసూన దేవి, భర్త.వి.మల్లిఖార్జునరావు, తండ్రి. పి.వి. నారాయణ,డోర్.నెం.26-46-78, 3వలైను,యన్.జి.ఓ.కాలనీ, గుంటూరు సిటీ.

పైనెంబరు అప్పీలు దావాలో FAIA. No.1171/2023లో ఆర్1 & ఆర్2 అయిన మీకు నోటీసు నిమిత్తం శ్రీయుత కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ **ది.02-11-2023**కి వాయిదా వేసినారు. కావున ఆరోజు **ఉ॥గం॥10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేనిచో మీపరోక్షమున విచారించి తీర్మానించబడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది.02-11-2023

శ్రీదేవి జంపని
అప్పిలెంట్లు/ఆపోజిట్ పార్టీలు తరపు న్యాయవాది,గుంటూరు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, GUNTUR
I.A. No. 511/2023 in O.S. No. 145/1997

Between:-
Veerisetty Adeiah and 2 others...Petitioners
And
Veerisetty VijayaLakshmi and others .... Respondents

NOTICE

To,
R4) Veerisetty Koteswara Rao, S/o Adeiah, Lastly resident at Mutluru Village, Vatticherukuru Mandal, Guntur District.

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్లు ఎక్స్‌పార్టీ డిక్రీని రద్దు చేయమని కోరుచూ, దాఖలు చేయగా కోర్టువారు మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 30-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. గాన ఆ రోజున అనగా ది.30-10-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియ జేసుకొనవలసినది లేని యెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించెదరని మీకు ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

వాయిదాతేది:30-10-2023
గుంటూరు.
తేది: 16-10-2023

కటకంశెట్టి శ్రీనివాసరావు,
పిటీషనర్ల తరపు అడ్వకేటు,
18/1, అరండల్‌పేట,
గుంటూరు - 522002.
సెల్ : 94406 32421

NOTICE
IN THE COURT OF THE HON'BLE V ADDL.DIST. JUDGE::GUNTUR
I.A.No:269/2022 in M.V.O.P.No:1291/2017

Between:
Gollapalli Nagendram and Others ... Petitioners
And
Bellamkonda Vijay Ram & Others ...Respondents

To,
R-1: Bellamkonda Vijay Ram, S/o.Madhusudhana Rao, (Owner of the Motor Cycle AP 07 CH 1686), D.No: 1-8-18/3A, Main Road, Gujjanagundla, Guntur.
R-3: Janjanam Bharath Kumar, S/o. Srinivas, D.No:8-3-22/A, Near Rama Mandhiram, Butchaiah Thota, Guntur City & Dist. (Driver of Motor Cycle AP 07 CH 1686)

పై నెంబరు O.P. లోని ఐ.ఎలో 1 & 3వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:15-11-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:15-11-2023

కటకంశెట్టి శివ ప్రసాద్,
పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు.



ప్రచారం చేస్తున్న నాయకులు

విద్యుత్ భారాలపై కరపత్రాల ప్రచారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పెంచిన విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్‌టి సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పి.రామారావు మాట్లాడుతూ యూనిట్ విద్యుత్‌ను రూ.2-3కు కొనాల్సిన ప్రభుత్వం రూ.10-20 వరకూ కొనుగోలు చేస్తూ భారీ అవినీతికి పాల్పడుతోందని, మరోవైపు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపుతోందని విమర్శించారు. 200 యూనిట్లు వరకు పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి దాన్ని అమలు చేయకపోగా విద్యుత్ వినియోగదార్లకు రూ.25 వేలకోట్ల భారాన్ని వేశారని మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు టి.బాబురావు, ఎ.రామకృష్ణ, బి.భగత్‌సింగ్, ఆశీర్వాదం, అమరయ్య పాల్గొన్నారు.

ఇవిఎంలు, వివి ప్యాట్ల తనిఖీ ప్రారంభం


ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇవిఎంలు, వివి ప్యాట్ల మొదటి దశ తనిఖీని అత్యంత అప్రమత్తంగా చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములో ఇవిఎంలు, వివి ప్యాట్ల మొదటి దశ తనిఖీని సోమవారం ప్రారంభించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 16వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు తనిఖీ ఉంటుందని, ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. బెల్ నుండి 16 మంది ఇంజినీర్లు వచ్చి ఇవిఎంలను సాంకేతికంగా పరీక్షించారు. కార్యక్రమంలో జెసి శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఒ వినాయకం, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

హసానాబాద్ నూతన సర్పంచ్‌గా చినవీరయ్య

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని హసానాబాద్ నూతన సర్పంచ్‌గా కేశబోయిన చినవీరయ్య సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఇప్పటి వరకూ సర్పంచ్‌గా వ్యవహరించిన రహమాన్ నుండి బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని, అందరూ సమిష్టిగా పని చేయాలని అన్నారు. ఇప్పటి వరకూ సర్పంచ్‌గా వ్యవహరించిన రహమాన్ తనదైన ముద్రవేశారని, చిన్నవీరయ్య కూడా తనదైన మార్కును అభివృద్ధిలో చూపాలని ఆకాంక్షించారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న చినవీరయ్య

ఆర్థిక మోసాలు.. పొలం వివాదాలు..



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆర్థిక మోసాలు, భౌతిక దాడులు, పొలం వివాదాలపై పలువురు ఫిర్యాదు చేశారు. అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి.. వాటిని త్వరిత గతిన పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అర్జిదార్లకు శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం బోర్డు మెంబర్ అయిన నరసరావుపేట పట్టణానికి చెందిన మాడిశెట్టి దుర్గామల్లేశ్వరరావు, స్వర్ణ దంపతులు భోజనం సమకూర్చారు. కార్యక్రమంలో డీఎస్పీలు కె.వి మహేష్, బి.ఆదినారాయణ, యు.రవిచంద్ర, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం పేరుతో 4 లక్షల మోసం

తపాలా శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ తనను మోసం చేశారని సత్తెనపల్లికి చెందిన బొట్టా పెద్దయ్య ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లికి చెందిన ఇద్దరు, కృష్ణాజిల్లా నందిగామకు చెందిన మరొకరు కలిసి తన వద్ద రూ.4 లక్షలు తీసుకున్నారని ఉద్యోగం ఇప్పించలేదని, పైగా డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నారని చెప్పారు.

ఉద్యోగం ఇప్పిస్తాననే పేరుతో తన వద్ద నగదు, ఆభరణాలను ఒక వ్యక్తి తీసుకుని మోసం చేశారని నరసరావుపేటకు చెందిన మరో మహిళ ఫిర్యాదు చేశారు.

నగదు, ఆభరణాలను దోచిన బంధువు

తాను విదేశాలకు వెళ్తూ తన ఇంటిని జాగ్రత్తగా చూసుకోవాలని బంధువులకు అప్పజెప్పానని, ఇంట్లోని రూ.15 లక్షల నగదు, బంగారం, విలువైన డాక్యుమెంట్లను బంధువుల కుమార్తె తీసుకుని వెళ్లిపోయిందని మండల కేంద్రమైన దుర్గిఇకి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు.

రూ.3.40 లక్షల ఆన్‌లైన్ మోసం

తనకు టెలిగ్రామ్ యాప్‌లో ఒక నంబర్ నుండి వచ్చిన మెసేజ్‌కు సమాధానం ఇచ్చే క్రమంలో ఒక లింక్ ద్వారా లాగిన్ అవ్వాల్సి వచ్చిందని, కొన్ని టాస్క్‌లను ఇచ్చి తనతో వాటిని పూర్తి చేయిస్తూ రూ.3.40 లక్షలు వసూలు చేశారని, అనంతరం స్పందించడం మానేశారని దాచేపల్లి మండలంలోని ఒక గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు.

కొడుకు నుండి ప్రాణహాని



మద్యానికి, జల్సాలకు అలవాటుపడిన కుమారుడు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులమైన తమతోపాటు అతని భార్యాబిడ్డలనూ నిర్లక్ష్యం చేస్తున్నాడని మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన ఎడ్లూరి వెంకట్రావు ఫిర్యాదు చేశారు. తన కుమారుడు నాగరాజు వ్యవహారశైలి ఏమీ బాగోలేదని, ప్రశ్నిస్తే దుర్భాషలాడుతున్నాడని చెప్పారు. అతని నుండి తమకు ప్రాణహాని ఉందని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు.

సర్పంచ్, వైసిపి నాయకులపై గిరిజన మహిళ ఫిర్యాదు



తరతరాలుగా తాము సాగు చేసుకుంటున్న అటవీ భూమిని తమ భూమి పక్కనే భూమి కలిగిన కొత్తూరు సర్పంచ్ పాపిరెడ్డి, వైసిపి నాయకులు రామిరెడ్డి, పూర్ణయ్య కాజేయాలని చూస్తున్నారని, దౌర్జన్యంగా పొలం చుట్టూ రాత్రికిరాత్రే ఫెన్సింగ్ వేశారని విజయపురిసౌత్‌కు చెందిన మెగావత్ దుర్గాబాయ్ ఫిర్యాదు చేశారు. దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు అధికార పార్టీ నాయకులకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆ భూమిలో కందిపంట సాగులో ఉందని, తమకు న్యాయం చేయాలని కోరారు.

పొలాన్ని అమ్మిన వ్యక్తే మళ్లీ కాజేయాలని చూస్తున్నాడు



తమకు విక్రయించిన పొలాన్ని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయకుండా పొలాన్ని అమ్మిన వ్యక్తే అడ్డుకుంటున్నాడని బొల్లాపల్లి మండలం మేళ్లవాగుకు చెందిన రాజుల సురేష్‌పై అదే గ్రామానికి చెందిన చిట్టేలి ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. సురేష్ నుండి 2.66 ఎకరాల పొలాన్ని రూ.10 లక్షలకు 2021లో కొన్నానని, అయితే తాను వృత్తిరీత్యా గుంటూరులో ఉండడంతో పొలాన్ని సురేష్ కౌలుకు సాగు చేస్తున్నాడని చెప్పారు. అయితే ఆ పొలాన్ని వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాకుండా సురేష్ అడ్డుకోవడంతోపాటు దాన్ని అతని సోదరునికి గిఫ్ట్ కింద రాసిచ్చాడని, దీన్ని ప్రశ్నించినందుకు తన తల్లిదండ్రులపైన లింగయ్య, రమణపై దాడి చేయడంతోపాటు ఇల్లు ధ్వంసం చేశాడని చెప్పారు. అతనికి ఎంపిటిసి కృష్ణారెడ్డి అండదండలు ఉన్నాయని, పోలీసులు కూడా కేసు నమోదు చేయడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మా పొలంలో పత్తిని అక్రమంగా తీశారు



తమ పొలంలో పత్తి పంటను పక్కపొలానికి చెందిన గుడేటి ప్రకాశరావు అక్రమంగా తీసుకున్నాడని మాబులా ఫిర్యాదు చేశారు. తాము అచ్చంపేటలో ఉంటున్నామని, క్రోసూరులోని తమ 1.25 ఎకరాల్లో పత్తిసాగు చేయగా ఇందులో 70 సెంట్లకు పైగా పత్తిని ప్రకాశరావు తీసుకున్నాడని, అదేమని ప్రశ్నిస్తే ఆ 70 సెంట్ల పొలం వారిదేనంటూ దౌర్జన్యం చేస్తున్నాడని చెప్పారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

అప్పు తిరిగివ్వకుండా దౌర్జన్యం



తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.2.30 లక్షలను తిరిగివ్వకుండా దౌర్జన్యం చేస్తున్నాడని యడ్లపాడు మండలం లింగారావుపాలేనికి చెందిన నంబూరి శ్రీనివాసరావుపై అదే గ్రామానికి చెందిన బొల్లెద్దు వీరయ్య ఫిర్యాదు చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తనకు ఆ డబ్బే ఆధారమని, తనకు ఆ మొత్తాన్ని ఇప్పించాలని కోరారు.

బంధువులు దాడి చేశారు



ఇంటి గోడ విషయంలో ఏర్పడిన వివాదంలో తనపై సమీప బంధువులు లక్ష్మి, రమాదేవి, యలమంద, పున్నయ్య, మల్లెల శ్రీను దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని అడ్డు వచ్చిన కుమారుడినిపై సైతం దాడి చేశారని మాచర్ల మండలం జమ్మలమడకకు చెందిన జలసూత్రపు లక్ష్మి వాపోయారు. దీనిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

దాడి చేసి వైసిపిలో చేరారు



అక్రమంగా తనపై దాడి చేసి గాయపరిచారని

తోట హనుమాయమ్మ ఆమె కుమారులు నరసయ్య, బాలకృష్ణపై చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే రెండు నెలలైనా చర్యలు తీసుకోలేదని చిలకలూరిపేట మండలం కట్టుబడివారిపాలేనికి చెందిన వృద్ధురాలు కోడె కోటేశ్వరమ్మ ఫిర్యాదు చేశారు. పైగా కేసు నుండి బయట పడేందుకు వారు మంత్రి విడదల రజిని మరిది అయిన గోపి సమక్షంలో వైసిపిలో చేరారని, అప్పటి నుండి తమపై వేధింపులు ఎక్కువయ్యాయని వాపోయారు.

పత్తిపంటను ధ్వంసం చేశారు



తన భార్యకు పసుపు కుంకుమ కింద వచ్చిన 74 సెంట్ల పొలంలో అక్రమంగా కాల్వ తీశారని, తమ పొలానికి నీరు వచ్చేందుకు ప్రభుత్వ కాల్వ ఉన్నా వికలాంగుడిననే అలుసుతో పత్తి పంటను సైతం ధ్వంసం చేసి చేశారని షేక్ సైదా, అబ్బాస్ అలీ, షేక్ పెద్ద సైదాపై రాజుపాలెం మండలం రెడ్డిగూడేనికి చెందిన షేక్ నిమ్మకాయల మహబూబ్ సుభాని ఫిర్యాదు చేశారు. వారు తనను దుర్భాషలాడుతున్నారని, దీనిపై తాను గతంలోనే స్పందనలో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని వాపోయారు.

కోర్టు ఆదేశాలను ధిక్కరించి పొలాల్లో ట్రంచ్

మురికిపూడి ఎస్సీల పొలాల్లో గట్టుగా పోసిన మట్టిని పరిశీలించిన కెవిపిఎస్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

దళితులు, వారి భూములకు రక్షణ కరువైందని, కోర్టు వివాదంలో ఉన్నా, హైకోర్టు స్టే ఇచ్చినా లెక్కచేయకుండా మురికిపూడి దళిత రైతుల పొలాల్లో ట్రంచ్ (గుంతలు తవ్వి ఆ మట్టిని పెద్ద గట్టుగా వేయడం) వేశారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు విమర్శించారు. తమ పొలాల్లో ఎంపీ అవినాష్‌రెడ్డి మామ ప్రతాపరెడ్డి కుటుంబీకులకు చెందిన వీరభద్ర మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రానైట్ కంపెనీ వేసిందని కెవిపిఎస్ నాయకులుకు బాధితులు చెప్పడంతో నాయకులు సోమవారం ఆ పొలాలను పరిశీలించారు. స్థానిక ఎస్సీలు మాట్లాడుతూ 1975, 2008 సంవత్సరాల్లో 125 ఎకరాలకు బీఫారం, డికె పట్టాలను 90 మందికి ప్రభుత్వాలు ఇచ్చాయని, అయితే ఆ భూముల్లో గ్రానైట్ ఉందని తెలుసుకుని ఆ భూమును ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని కంపెనీలు ఆక్రమించాయని చెప్పారు. అనంతరం కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ ఈ భూముల్లో మైనింగ్ కంపెనీలు గతంలో రోడ్డు వేయబోగా రైతులతో కలిసి అడ్డుకున్నామని, ఇప్పుడు మళ్లీ సుమారు 15-20 ఎకరాల్లో చుట్టూ మట్టిని రాత్రివేళల్లో పోశారని రైతులు చెప్పారన్నారు. గతంలో ఇదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడైన జమ్మలమడుగు ఆదిబాబు తన భూమిని మైనింగ్ కోసం ఇవ్వలేదని అదే పార్టీకి చెందిన వ్యక్తే దాడి చేయడంతోపాటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, అయితే దీనిపై పోలీసులు విచారణ చేసి తప్పుడు కేసుగా కొట్టేశారని గుర్తు చేశారు. యడవల్లి దళితుల భూములకు రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని, వారి భూములను తన అనుయాయులకు అప్పగించే కుట్ర చేశారని మండిపడ్డారు. పొలాల్లో ట్రంచ్ వేయడం కోర్టు ధిక్కరణకు పాల్పడడమేనని, దాన్ని తొలగించకుంటే వీరభద్ర మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రానైట్ కంపెనీపై కేసు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గంలో 13 గ్రామాల్లో ఎస్సీల సాగు భూములకు రక్షణ కరువైందన్నారు. మురికిపూడి భూముల విషయంలో ప్రభుత్వం సత్వరం న్యాయం చేయాలని కోరారు. పరిశీలనలో నాయకులు ఎం.విల్సన్, స్థానికులు జె.ఆదిబాబు, వి.ఏసుపాదం, షేక్ బాబావాలి, షేక్ నాగూర్‌వలి, పి.వినోద్, పి.మహేష్, జె.పున్నారావు పాల్గొన్నారు.



పొలాల్లో తవ్విపోసిన మట్టిని పరిశీలిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

భారీగా హాజరైన పేదలు

హైలెవల్ ఛానల్ పనులు పూర్తి చేయాలి

కాల్వ కట్టల సుందరీకరణ కోసం పేదలను తరలిస్తారా ?

ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తారా? ఖబడ్దార్

ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు



ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి నియోజకవర్గంలో హైలెవల్ ఛానల్ పనుల పూర్తి చేసి 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది మంది పేదలు నివశిస్తున్న కాలువగట్లను సుందరీకరణ చేయడం కోసం మరోచోటకు తరలిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇళ్లు ఖాళీ చేయమని నోటీసులు ఇస్తారా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఇళ్లస్థలాలు, ఇళ్ళు, పట్టాలు ఇవ్వాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం మంగళగిరిలో సోమవారం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య అధ్యక్షత వహించారు. ధర్నాకు నియోజకవర్గం నుంచి వివిధ గ్రామాల నుంచి వందలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వేలాది మంది పేదలు ఇళ్లు వేసుకుని దీపాలు వెలిగించుకుని ఉంటున్నారంటే ఎర్రజెండా వల్లనేనని స్పష్టం చేశారు. అందుకోసం కమ్యూనిస్టులు ముఖ్యంగా సిపిఎం నాయకులు, కార్యకర్తలు జైలుకు వెళ్లారని చెప్పారు. అనేక కేసులు ఎదుర్కొన్నారని వివరించారు. ఫలితంగా వేలాది ఇళ్లు వివిధ ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లో నిర్మించారని చెప్పారు. పేదలకు ఇళ్లు ఖాళీ చేయించమని నోటీసులిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. పేద ప్రజలకు ఒక భరోసా నమ్మరం కలిగించింది సిపిఎం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ స్థలాలు చూపించకుండా అక్కడ మౌలిక వసతులు కల్పించకుండా పేదల ఇళ్లు ఎలా ఖాళీ చేయిస్తారని ప్రశ్నించారు. రాజధానిలో ఇళ్ల నిర్మాణం అంటూ ప్రభుత్వం చెప్పే మాటలు నీటిమూటలయ్యాయని చెప్పారు. తాడేపల్లి పట్టణంలో 220 సర్వే నెంబర్‌లోని కొండ చుట్టూ ఉంటున్న వాసులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సంజీవనగర్, పోలకంపాడు, పుష్కరకాలనీ తదితర ప్రాంత వాసులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. పాదయాత్ర సందర్భంగా సుమారు 20 వేల మంది ఇళ్లపట్టాల సమస్యను ప్రధానంగా తమ దృష్టికి తీసుకొచ్చారని వివరించారు. అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే 20 వేల మందికి స్థలాలిస్తామని పాలకులు శిలాఫలకాలు వేస్తున్నారని, అవి నెరవేర్చకపోతే శిలాఫలకాలే వారికి సమాధులు అవుతాయని హెచ్చరించారు. ఓట్లు అడగటానికి వచ్చిన అధికార, ప్రతిపక్ష పార్టీలను తమ సమస్యలు పరిష్కారం కోసం నిలదీయాలని పిలుపునిచ్చారు. ఒకపక్క విశాఖపట్టణం రాజధాని అంటూ, మరోపక్క రాజధాని అమరావతిలో ఇళ్లస్థలాలంటూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. కాలువగట్ల సుందరీకరణ పేరుతో పేదలను తరలిస్తే ఊరుకునేది లేదన్నారు. ఉపాధి అవకాశాలు లేని చోట ఇళ్లస్థలాలు ఇస్తే ఏం ఉపయోగమని ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి 37 వేల ఎకరాలు తీసుకున్నప్పుడు రోడ్లు, హైవేలు వేసేటప్పుడు అడ్డురాని చట్టాలు పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేటప్పుడు వస్తాయా అని ప్రశ్నించారు. ఇళ్లస్థలాలు, పట్టాలు ఇస్తారో ఇంటి వెళ్తారో తేల్చుకోవాలన్నారు. నియోజకవర్గంలో అనేక చోట్ల దళితులకు శ్మశాన స్థలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. శవాలను పూడ్చాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఎంటిఎంసి కార్పొరేషన్‌ను అద్దంగా తీర్చిదిద్దుతున్న పారిశుధ్య కార్మికులకు రూ.12 వేలు జీతం ఇవ్వడం అన్యాయమని చెప్పారు. కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు.



కమిషనర్‌కు పాదయాత్రలో వచ్చిన వినతుల వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు డబ్బున్న వారు ఆక్రమిస్తే ఎర్రతివాచీ పరిచి ఇచ్చే ప్రభుత్వం పేదలు ఆక్రమిస్తే తొలగిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, జెవి రాఘవులు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం, అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల గురించి పట్టించుకోవాలని కోరారు. అధికార, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు దూషించుకుంటూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. కోర్టు తీర్పులను అడ్డుపెట్టుకుని సమస్యలు పరిష్కరించకుండా ప్రజలను గాలికొదిలేస్తున్న పార్టీల తీరును గమనించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి,ఈమని అప్పారావు మాట్లాడుతూ మంగళగిరి రూరల్ ప్రాంతంలో ఇళ్లస్థలాలపై కోర్టు స్టే ఇస్తే అప్పటి వరకు ఎక్కడుండాలని ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా మృతదేహం ఖననానికి స్థలం ఎతుక్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కొండ, చెరువు, పోరంబోకు ఇండస్ట్రియల్ కాలనీల్లో నివాసముంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. రాజధానిలో రైతులకు ఇస్తున్న వార్షిక కౌలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇస్తున్న సామాజిక పింఛను రూ.5 వేలకు పెంచాలన్నారు. పెనుమాక జూనియర్ కళాశాల డిగ్రీ కాలేజీగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం తాడేపల్లి పట్టణ, రూరల్ కార్యదర్శులు బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నోటీసులివ్వాల్సి వస్తే డ్రైనేజీని బకింగ్ హోమ్ కెనాల్‌లో కలిపిన సిఎంకు ఇవ్వాలన్నారు. నదీ ఒడ్డున బడాబాబులు కట్టిన ఇళ్లకు నోటీసులు ఇవ్వరా అని ప్రశ్నించారు. సిపిఎం నాయకులు మొసలి పకీరయ్య, భీమిరెడ్డి కోటేశ్వరి, దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో ఎక్కడ పేదలు ఇళ్లు వేసుకున్నా పట్టాలిచ్చి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వాగు, కొండ, ఇరిగేషన్ తదితర స్థలాలను కన్వర్షన్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. ప్రజానాట్య మండలి కళాకారులు ఎ.జగన్ నాయకత్వంలో గేయాలు ఆలపించారు.



మాట్లాడుతున్న ఎం రవి



మాట్లాడుతున్న ఈమని అప్పారావు



మాట్లాడుతున్న భీమిరెడ్డి కోటేశ్వరి



మాట్లాడుతున్న మొసలి పకీరయ్య



మాట్లాడుతున్న జెవి రాఘవులు



మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

పెద్దఎత్తున తరలివచ్చిన పేదలు

ఒక్క పక్క ఎండాకాలాన్ని తలపిస్తున్న ఎండలు ఉన్నా సమస్యల పరిష్కారం కోసం పేదలు ఎంటిఎంసి కార్యాలయానికి తరలివచ్చారు. నిర్వాహకులు వేసిన టెంట్లు సరిపోక పోయినా ఎండలోనే నాయకుల ప్రసంగాలు ఆసాంతం విన్నారు. అర్జీలు అధికారులకు అందజేసే వరకు అక్కడే ఉన్నారు. రెండు గంటల పాటు సాగిన ధర్నా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

కమిషనర్ వాగ్వాదం

అర్జీలు తీసుకోవడానికి బయటకు రావాలని సిపిఎం నాయకులు, పేదలు నినాదాలు చేశారు. కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు ఎవరూ పేదల దగ్గరకు రాకపోవడంతో సిపిఎం నాయకులు పేదలతో కలిసి కమిషనర్ ఛాంబర్‌కు వెళ్లారు. పెద్దఎత్తున వచ్చిన బాధితులను చూసి ఆమె ఒకింత అసహనం వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా మున్సిపల్ కార్యాలయం ముందు టెంట్ ఎలా వేస్తారని ప్రశ్నించారు. పాశం రామారావుతో పాటు నాయకులు కమిషనర్‌కు ధీటుగా సమాధానం చెప్పారు. సోమవారం గ్రీవెన్స్‌లో అర్జీలు తీసుకునే అవకాశం ఉన్నందున సిపిఎం నియోజకవర్గంలో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా వచ్చిన సమస్య లను అర్జీలు ఇచ్చేందుకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. చివరకు నియోజకవర్గం నుంచి వచ్చిన వేలాది అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ యు.శారదాదేవి మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మిగతా వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ నిచ్చారు.

ధర్నాలో పాల్గొన్న పేదలు





మాట్లాడుతున్న బాలకృష్ణ

చేనేత కార్మికుల వేతనాలు పెంచాలి

చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్

నవంబర్ 19తో ముగియనున్న ఒప్పంద గడువు

ప్రజాశక్తి - మంగళగిరి : చేనేత కార్మికుల మజూరి ఒప్పంద కాలపరిమితి నవంబర్ 19వతేదీతో ముగియనున్నందున మజూరి వేతనాలు పెంచాలని చేనేత కార్మికుల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో తెలుగునాడు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గుత్తికొండ ధనుంజయరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మంగళగిరి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులను కలిసి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కార్మికులకు మజూరి పెంపుదల కోసం కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో మంగళగిరి చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, ఎపిచేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వర రావు, చేనేత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామనాథం పూర్ణచంద్ర రావు, తెలుగు నాడు కార్మిక సంఘం కార్యదర్శి జంజనం వెంకట సుబ్బారావు, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి కోటేశ్వరరావు, ఏరియా చేనేత కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి డోకుపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో కార్మికులకు బోనస్ చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న వై నేతాజీ

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వె.నేతాజీ కోరారు. సోమవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోనస్ చెల్లింపుల చట్టం-1965 ప్రకారం ఆర్థిక సంవత్సరం ముగిసిన 8 నెలలలోపు బోనస్ చెల్లించాల్సి ఉండగా జిల్లాలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులకు బోనస్ అమలు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరి కాదన్నారు. జిల్లాలో ప్రధాన పరిశ్రమలైన స్పిన్నింగ్, సంగండైరీ, ట్రిబుల్ ఎక్స్, ప్రైవేటు విద్యా సంస్థలు హాస్పిటల్స్‌లో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని, వారందరికీ బోనస్ ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ అధిపతులు లాభనష్టాలతో సంబంధం లేకుండా, కార్మికులకు బోనస్ చెల్లించాల్సి ఉన్నా, ఎక్కడా చెల్లించట్లేద న్నారు. గతేడాది బోనస్ గడువు నవంబర్ 30తో ముగి యనున్నందున తక్షణమే యాజమా న్యాలు కార్మికులకు బోనస్ చెల్లించాలని కోరారు. బోనస్ చట్టాన్ని గురించి కార్మికులకు తెలిపేందుకు సిఐటియు ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. లేబర్ అధికారులు బోనస్ అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

కొల్లిపర స్పందనలో సిపిఎం వినతి



ప్రజాశక్తి - కొల్లిపర:జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని, దావులూరు గుండేరు డ్రైన్ కింద సాగు చేసుకుంటున్న పేద రైతులకు బోర్లు వేసి నీటి వసతి కల్పించాలని సోమవారం సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతు గత 80 సంవత్సరాలుగా గుండేరు డ్రైన్ కింద పంటలు సాగు చేసుకుంటున్న రైతులు భారీ వర్షాల కారణంగా ముంపునకు గురై, వర్షాలు లేనపుడు పంటలు ఎండిపోయి రెండు విధాలుగా నష్టపోతున్నారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యపరిష్కరించాలన్నారు. జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం కావాల్సిన మెటీరియల్ కూడా తోలుకోలేని పరిస్థితులు నెలకొన్నాయని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్లు మరమ్మతు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపిడిఒ విజయలక్ష్మి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- పెదకూరపాడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు.మండలంలోని పాటిబండ్లలో సోమవారం ఆయన పర్యటించారు. వాహన మిత్ర ద్వారా లబ్ధి పొందిన ఆటో యజమానులు ఆయనకు సన్మానం చేశారు. ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చిన ఏకై ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా మాయ మాటలు చెప్ప లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, క్రోసూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

'బ్యాంకు రుణాలు ఇవ్వండి'

ప్రజాశక్తి - నరసరావుపేట

కలెక్టర్ కార్యాలయం వద్ద బీసీ,ఎస్సీ,ఎస్టీ చర్మకారులు , డప్పు కళాకారులు, చేతివృత్తుల వారికి ఉన్న సంక్షేమ పథకాలను, వారి కార్పొరేషన్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని వాటిని వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భముగా ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు తూమాటి శివయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్లనే సంక్షేమ పథకాలు బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అనేకమైన పథకాలు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని పెన్షన్లు కూడా ప్రభుత్వం అమలు చేస్తుందంటే కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే జరుగుతుందని అన్నారు. ఎంసిపిఐయు పల్నాడు జిల్లా కార్యదర్శి రెడ్ బాష మాట్లాడుతూ ఒకనాడు పాలకవర్గాలు పేద ప్రజల గురించి ఆలోచించే వారే కాదని పేదలను దళితులను బలహీన వర్గాలను చైతన్య పరచిన అనంతరమే కిలో రెండు రూపాయల బియ్యం పెన్షన్ పథకం అమలులోకివచ్చిందన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు తూమాటి మణికంఠ ఎం నాగేశ్వరరావు, మరియు జనంపార్టీ నాయకులు పాల్గొన్నారు



విద్యార్థినికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థికసాయం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణ పరిధిలోని మద్దినగర్ 13వ వార్డుకు చెందిన ఎంసిఎ విద్యార్థిని షేక్ రుఖ్సానకి ఆర్థికసాయంగా రూ. 10,000 సోమవారం జ్ఞానేశ్వర ఫౌండే షన్ చైర్మన్ జాన్ సైదా ఆర్థికసాయంగా అంద జేశారు. జాన్‌సైదా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధి రోహించాలంటే వారికి ఆర్థిక పరిస్థితులు,పేదరికం అడ్డురాకూడదని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు ప్రజ్ఞ కలిగి ఉండి ఆర్థిక పరమైన ఇబ్బందుల కారణంగా వారు ముందుకు పోలేక పోతున్నారని, అలాంటి వారికి తమ సంస్థ చేయూత ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ బాషా, పట్నం కరిముల్ల, ఖాదర్ పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు 126 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజల అవసరాలకు తగినట్టుగా అధికారుల సేవలు ఉండాలని ' జగనన్నకు చెబుదాం ' జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారంకలెక్టరేట్ లోని జగనన్న కు చెబుదాం (స్పందన) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలు నందు ప్రజల నుంచి అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.మొత్తం ఆర్జీలు 126 వచ్చినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో పాటు పులిచింతల ప్రాజెక్టు జాయింట్ కలెక్టర్ వసంత బాబు లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో ఆయా జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూమి అని అసత్య ప్రచారం



ఈపూరు మండలం బొమ్మరాజుపల్లి గ్రామంలో 2016 లో రైతు వద్ద 86-1 లో 3.61 సెంట్ల భూమిని తాను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని, ప్రస్తుతం కొందరు ప్రయివేటు వ్యక్తులు అది వక్ఫ్ బోర్డుకు చెందిన భూమి అని తప్పుడు రికార్డులు సృష్టించి ఇబ్బంది పెడుతున్నారని పుట్టా సాంబశివరావు ఫిర్యాదు చేశారు. యర్రంశెట్టి నరసింహారావు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, తన పొలానికి సంబంధించిన ఖాతా నెంబర్ ను పరిశీలించి డిజిటల్ సైన్ ఇవ్వాలని కోరారు.

పనికిరాని భూమికి డికె పట్టా ఇచ్చారు



నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముంపునకు గురైన 38 ఎకరాల భూమికి ప్రతిఫలంగా ముక్కెళ్ళపాడు గ్రామంలో తనకి ప్రభుత్వం ఇచ్చిన 12.50 ఎకరాల భూమిని కుటుంబ సభ్యులకు డికె పట్టా కింద మంజూరు చేశారని మాచర్ల మండలం హస్నాబాద్ తండాకి చెందిన కేతావత్ గుండు రామ్ నాయక్ చెప్పారు. తనకు ఇచ్చిన భూమిలో చవుడు, సట్టు ఉండి పంటల పండించేందుకు అనుకూలంగా లేదని 3 కుటుంబాలకు చెందిన తమకు ఆ భూములే ఆధారమని ,పంట రుణం తీసుకునే అవకాశం లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నామని ఈ భూమికి బదులు నకరికల్లు మండలం గుళ్లపల్లి లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని మంజూరు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

రుణం కోసం వికలాంగుడి వినతి



పదిహేడేళ్ల క్రితం వాటల్లిన ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాయని తోపుడు బండిపై కాయల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నానని వ్యాపార విస్తరణ నిమిత్తం రుణం ఇప్పించాలని చిలకలూరిపేట పట్టణం పాటిమీద కాలనీకి చెందిన వికలాంగుడు వల్లెపు శ్రీను వేడుకున్నారు. తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని వివాహం చేయాల్సి ఉందని, రుణం మంజూరు చేయిస్తే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుపరుచుకుంటానని చెప్పారు.



బ్యాంకు అధికారుల వైఫల్యమే

పంట సాగు అవసరాలకు బంగారు ఆభరణాలు తనఖా పెట్టి రుణాలు తీసుకొని ఏటేటా వ్యవసాయ రంగంలో వస్తున్న నష్టాలతో బంగారం విడిపించుకోలేక వడ్డీలు కడుతూ రెన్యూవల్ చేసుకుంటున్న రైతుల బంగారు ఆభరణాలు మాయం కావడం బ్యాంక్ అధికారుల వైఫల్యమేనని క్రోసూరు మండల రైతు సంఘం కార్యదర్శి హనుమంతరావు అన్నారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. క్రోసూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ లో పని చేస్తున్న గోల్డ్ అప్రయజర్ నాగార్జున రెడ్డి కొంత బంగారం బయటకు తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఖాతాదారులు ఆందోళన చేసిన నేపథ్యంలో బ్యాంక్ ఉన్నతాధికారులు పోలీసులు జోక్యం చేసుకుని నెల రోజులలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చి 3 నెలలు గడుస్తున్నా న్యాయం జరగలేదని, విచారణ జరిపి న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.



శంకుస్థాపన చేసిన బ్యారేజీని నిర్మించండి..

వైకుంఠపురం బ్యారేజి నిర్మిస్తే అమరావతి, పెదకూరపాడు మండలాలు సస్యశ్యామలం అవుతాయని 2019 లో టిడిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ 2,160 కోట్ల వ్యయంతో వైకుంఠపురం బ్యారేజి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు గంటా గోపి అన్నారు. ఈ మేరకు జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు చేశారు. వైకుంఠపురం బ్యారేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం అలంకారప్రాయంగానే ఉందన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. వైకుంఠపురం ప్రాజెక్టు పూర్తయితే 10 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎత్తిపోతల పథకాలకు నీరు పుష్కలంగా లభిస్తుందని అమరావతి రాజధానికి పుష్కలంగా నీరు అందుతుందని అటువంటి వైకుంఠపురం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు కటారు సురేంద్ర, బలుసుపాటి నాగరాజు, ముప్పెర ఉదయ శంకర్ తదితరులు పాల్గొన్నారు



అర్జీదారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్



ఘర్షణలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే.

రొంపిచర్లలో అనధికారికంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలని రాజకీయ విద్వేషాలు రగలకుండా చూడాలని జగనన్నకు చెబుదాంలో టిడిపి నియోజకవర్గ బాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రజల మధ్య,ప్రాంతాల మధ్య విభేదాలు సష్టించడమే ధ్యేయంగా జగన్ రెడ్డి ప్రభుత్వం, ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రొంపిచర్ల మండల కేంద్రంలో అనధికారికంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు పై చర్యలు తీసుకోవాలన్నారు. రద్దీగా ఉండే మూడు రోడ్ల సెంటర్ లో విగ్రహం ఏర్పాటుతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా, రాత్రికి రాత్రి విగ్రహం ఏర్పాటు వెనుక రాజకీయ కుట్ర ఉందన్నారు.రాజకీయంగా ఘర్షణలు రేపడమే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రోద్బలంతో విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. తక్షణమే అనధికారికంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించి ఘర్షణలు చోటు చేసుకోకుండా చూడాలని కోరారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పులుకూరి జగ్గయ్య,కల్లి మల్లారెడ్డి ఉన్నారు.



లబ్ధిదారులకు వాహనం తాళాలు అందజేస్తున్న కలెక్టర్

'నవోదయం'లో కార్లు, మెడికల్ ల్యాబ్ మంజూరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నవోదయం లో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తే టి చేపట్టిన విప్లవాత్మకమైన కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న నవోదయం కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభించిందని నోడల్ అధికారి సంజీవరావు అన్నారు.బ్యాంకర్ల సైతం ఈ పథకానికి రుణాలు అందిస్తుండడంతో పాటు రికవరీ కూడా మంచి స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు.తాజాగా ఇరువురికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు, హీటీరో డ్రగ్స్ కంపెనీలో ఇద్దరికీ ఉదోగ్య నియామకాల్లో ఏడాది కీ 2.7 లక్షలు వేతనం లభించనుందన్నారు. బి. రమేష్, విక్టర్ పాల్ లకు కలెక్టర్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.మరో ఇద్దరికి వాహన సౌకర్యం కల్పించారు. నరసరావుపేటకు చెందిన కట్టి విజయ్ కుమార్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, రూ.11 లక్షల విలువ చేసే కారు బహుకరించారు. సత్తనపల్లికి చెందిన మీలం రాజేశ్వరికి సత్తెనపల్లి స్టేట్ బ్యాంక్ తరఫున రూ.13 లక్షల విలువచేసే కారును అందజేశారు. నరసరావుపేటకు చెందిన ఏం చిన్న సామ్రాజ్యం, నరసరావుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పిఎంజిపి కింద మెడికల్ ల్యాబ్ మంజూరు చేసింది. రూ 10 లక్షల విలువచేసే యూనిట్ కాస్ట్ ను విడుదల చేయడానికి కలెక్టర్, నవోదయం అధికారులు, బ్యాంకర్లు తగిన సహకారం అందించారు.

బ్లడ్ కలెక్షన్, రవాణా వ్యాన్ వితరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు డిస్టిక్ బ్రాంచ్ వారికి ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ద్వారా బ్లడ్ కలెక్షన్ , రవాణా వ్యాన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి హాజరై బ్లడ్ కలెక్షన్ వ్యాన్ ను ప్రారంభించి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్‌రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐసిఐసిఐ ఫౌండేషన్ వారు సి.ఎస్. ఆర్. ఫండ్స్ ద్వారా బ్లడ్ కలెక్షన్, రవాణా వ్యాన్ ను అందజేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా వారి సర్వీసెస్ జిల్లాలో ఇంకా ఎన్నో అందించాలని అన్నారు. అనంతరం జిల్లా చైర్మన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చొరవతో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు బ్లడ్ కలెక్షన్ మంజూరైందని అన్నారు. కలెక్టర్ అందించిన ప్రోత్సాహంతోనే తాము పనిచేస్తున్నామని చెప్పారు. బ్లడ్ కలెక్షన్ వ్యాన్ ద్వారా జిల్లాలోని కాకుండా వేరే జిల్లాలలో కూడా కొన్ని సంస్థలలో రక్త దాన శిబిరాలను నిర్వహించి, బ్లడ్ కలెక్ట్ చేసి ట్రాన్స్పోర్ట్ చేసే అవకాశం ఉందని చెప్పారు. దీని ద్వారా జిల్లాలో రక్తం తీరబోతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ పి.వి.ఎం. శరత్ బాబు, కోశాధికారి మురళీకష్ణ, కె.యం. యన్ .వి.శ్రీనివాస గుప్తా, బత్తుల మురళి, డాక్టర్ సయ్యద్ రహమతుల్లా, బి. వి .యల్. ప్రసాద్, ఒడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ జగన్మోహన్ రెడ్డిని సత్కరిస్తున్న కలెక్టర్



ఆశాల దీక్షకు సంఘీభావం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి ముగ్గురోడ్డుకు చెందిన ఆశ వర్కర్ కృపమ్మ మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఆశ వర్కర్లు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు టిడిపి, జనసేన, టిఎన్‌టియుసి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృపమ్మ మృతికి కారణమైన ప్రకాష్‌నగర్ ఆసుపత్రి మెడికల్ అధికారి మానస మంజరి, రమాదేవిలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. ఆశ వర్కర్లకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, కె.లక్ష్మి, రేణుక, సుగుణ, కరుణ, సుమతి, టిడిపి పార్లమెంట్ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు కెటివి ప్రసాద్, పి.వెంకన్న, సిహెచ్.వెంకటేశ్వర రావు, కె.మోహన్, రమేష్, కె.నాగేంద్రం, జనసేన మండల అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి కోమలి, పి.అశోక్, పి.లాల్‌చంద్, అరుణ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణపై ర్యాలీ

ప్రజాశక్తి - చేబ్రోలు



బాల్య వివాహాల నియంత్రణపై క్యాండిల్ ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించారు. మండల పరిషత్ కార్యాలయము వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి బాబురావు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ పాల్గొన్నారు. అనంతరం చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. **పొన్నూరు రూరల్** 'బాల్యవివాహాల నిరోధక భారతదేశం' కార్య క్రమంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు , క్రాఫ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.



మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

ఎన్నారైలో ఎంబిఎ, ఎంసిఎ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని విశదల అడ్డ రోడ్డు వద్ద గల ఎన్నారై ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎంబిఎ, ఎంసిఎ, నూతన తం ్గతుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు నాకు 'ఎ' ప్లస్ గ్రేడ్ తో పాటు, అటానమస్ సాధించిన తర్వాత ఎంసిఎ మొదటి సంవత్సర తరగతులు ప్రారంభించినట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ కోట శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఉద్యోగ కల్పనే లక్ష్యంగా విద్యార్థులకు పలు ప్రావీణ్యమైన రంగాల్లో ప్రత్యేకమైన అనుభవజ్ఞుల చేత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్నారై సంస్థల ఈడి పిడికిడి తిలక్ బాబు, ఎంబిఎ, ఎంసిఎ విభాగాధిపతి డాక్టర్ రెహమాన్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాలలో వివిధ విభాగాల, విభాగాతిపతులు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ శ్రీహరి, ఏవో సీతా రామయ్య , కృష్ణ కిషోర్, పి.రవికుమార్, కె ఎస్ ఆర్ మల్లేశ్వరి, కోటేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

'జల్‌జీవన్' పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు మంజూరు చేసిన పనులు వేగవంతంగా చేసి ,నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా గ్రామీణ నీటిసరఫరా, పారిశుద్ధ్య శాఖ ఇంజినీర్లు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి జల్‌జీవన్ మిషన్, గడపగడపకు మన ప్రభుత్వంలో మంజూరు చేసిన పనుల పురోగతిపై గ్రామీణ నీటిసరఫరా, పారిశుద్ధ్య శాఖ ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో మంజూరు చేసిన పనులలో నిర్దేశించిన ప్రకారం ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుతోపాటు ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. పేదలందరికీ ఇళ్ళ పథకం లేఅవుట్‌లో నిర్మాణం పూర్తి అయిన ఇళ్ళకు జెజెఎంలో వెంటనే కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాలన్నారు. సచి వాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను సమన్వయం చేసుకుంటూ పనుల పర్యవేక్షించాలని చెప్పారు. ఇప్పటికి పెండింగ్‌లో ఉన్న పనులకు టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సరఫరా అవుతున్న త్రాగు నీటికి నిర్వహిస్తున్న పరీక్షలలో కలుషిత నీటిని గుర్తించితే వెంటనే అక్కడ ప్రత్యమ్నాయంగా తాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం నాగార్జున సాగర్ కెనాల్ నుంచి విడుదల చేసిన నీటితో గ్రామల్లో చెరువులు నింపేలా ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారులు, ఇరిగేషన్ ఇంజినీర్లు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సురేష్, ఈఈ త్రినాధ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-గుంటూరు



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎపిఎన్‌జిఒ నాయకులు

ఉద్యోగుల సమస్యలపై అందే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి డిప్యూటీ కమిషనర్లను, విభాగాధిపతులను ఆదేశించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులు అర్జీలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని, వచ్చే నెలలో జరిగే గ్రీవెన్స్ నాటికి ప్రస్తుతం అందిన ఆర్జీల పరిష్కార వివరాల రిపోర్ట్‌తో హాజరు కావాలని మేనేజర్‌ని ఆదేశించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణా చర్యలు తీసుకోబడిన సిబ్బందిపై అధికారుల విచారణ నివేదికలతో డిప్యూటీ కమిషనర్ చర్చించాలని ఆదేశించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్న కమిషనర్‌ను ఏపీ ఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాస్, సతీష్‌కుమార్ ఇతర నాయకులు కలిసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాస రావు, ఎంహెచ్‌ఓ డాక్టర్ భానుప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుని కుటుంబానికి పరిహారం

నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగంలో, హెడ్‌వాటర్ వర్క్స్‌లో పనిచేస్తూ ఇటీవల అనా రోగ్యంతో మరణించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి టి.గంగాధర రావు కుటుంబానికి నగర కమిషనర్ కీర్తి చేకూరి ఎక్స్‌గ్రేషియా అందచేశారు. కార్మికుడి భార్య శివపార్వతికి ఎక్స్‌గ్రేషియా చెక్కు రూ.2 లక్షలు అందజేశారు. అలాగే నగరపాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాలు, పి.ఎఫ్. కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మాఘ మహాకవి రచనలపై అవగాహన

ప్రజాశక్తి - ఎఎన్‌యు



మాట్లాడుతున్న నందమూరి లక్ష్మీపార్వతి

తెలుగు, సంస్కృత అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మాఘ మహాకవి రచనలపై అవగాహన సదస్సు జరిగింది. ఆచార్య వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్‌లో జరిగిన ఈ సదస్సుకు యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ పి. వరప్రసాద్‌మూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో తెలుగు, సంస్కృత అకాడమీ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అకాడమి చైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతిని కోరారు. వర్సిటీలో విభిన్న భాషా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా నూతన విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇందులో తెలుగు, హిందీ, సంస్కతం, ఇంగ్లీష్ వంటి భాషల అధ్యయనాలు జరుగుతాయని, విద్యార్థులు స్థానిక భాషతోపాటు పలు జాతీయ, అంతర్జాతీయ భాషలపై కూడా పట్టు సాధించాలని సూచిం చారు. మాఘ మహాకవి ఏడవ శతాబ్దపు కవి అని ఆయన రచనలు నాటికీ నేటికీ అందరి మనసుల్లో నిలుస్తాయని పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ తెలుగు, సంస్కృత అకాడమీ ప్రగతిని వివ రించారు. ఈ రెండు విభాగాలను ముందుకు నడిపించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మాఘ కవి ఎంతో ప్రతిష్టులని ఈ సందర్భంగా కొని యాడారు. రెక్టర్ వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ త్వరలో భాషా సాహిత్య భవనం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. అనంతరం సంస్కృత భాషకు విశిష్ట సేవలు అం దించిన ఆచార్య కోగంటి శ్రీరంగ నాయకి, ఉపద్రష్ట డాక్టర్ వెంకటరమణమూర్తిలను ఘనంగా సన్మానించారు. తెలుగు ,సంస్కృత అకాడమీలను వర్శిటీలో ఏర్పాటు చేయా లని, అందుకు విశ్వవిద్యాలయం పూర్తి సహాయ సహకారాలు, మౌలిక వసతులు కల్పి స్తుందని లక్ష్మీ పార్వతిని వీసి కోరారు. అందుకు లక్ష్మీపార్వతి స్పందిస్తూ వీసి ఆలోచనను పరిగణనలోకి తీసుకుంటామని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు.

అబ్దుల్ కలాంకు నివాళి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వేదికగా భారత మాజీ రాష్ట్రపతి, సుప్రసిద్ధ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకల కార్యక్రమాన్ని కలాం విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొపెసర్ పి.రాజశేఖర్ అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కెఎల్‌యు రోడ్డులో విద్యుత్తు లైన్లు మార్చే నిమిత్తం మంగళవారం ఉదయం కుంచన పల్లి, కొలనుకొండ, ఇప్పటం గ్రామాల్లో విద్యుత్ సరఫరాల్లో అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు మంగళగిరి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఈ విషయమై ప్రజలు సహకరించాలని కోరారు.

కళాశాల అభివృద్ధికి ఎన్ఐఆర్ విరాళం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్



కాళహస్తి రాజశేఖర్

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, నంది పాఠశాల అభివృద్ధి కోసం ప్రవాసాంధ్రుడు కాళహస్తి రాజశేఖర్ సోమవారం లక్ష రూపాయలను విరాళంగా కళాశాలకు పంపించారు. పెదనందిపాడుకు చెందిన రాజశేఖర్ ఈ విరా ళం ఇవ్వడంపై కళాశాల ప్రిన్సిపాల్ జి . వీరరాఘవయ్య సం తోషం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐ రాజశేఖర్ గతంలో అమె రికాలోని తన స్నేహితులు సహకారంతో పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీకి రూ.8 లక్షల దాకా ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ కు కళాశాల, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

కెఎల్ యులో రక్తదానం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సాక్, యూత్ రెడ్ క్రాస్ విబాగాల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సౌజన్యంతో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థి సంక్షేమ విబగాదిపతి డాక్టర్ సిహెచ్. హనుమంతరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంచారు. ముఖ్యఅతిథిగా హాజరయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఎకె పరిదా ప్రసంగిస్తూ ప్రయివేటు విద్యాసంస్థల జాబితాలో కెఎల్ వర్శిటీ విద్యార్దులు రక్త దానం చేయడంలో ముందంజలో ఉన్నట్లు చెప్పారు. అత్యధిక రక్త యూనిట్లను అందించినందుకు గాను ఇండియన్ రెడ్ క్రాస్ స్టేట్ సెక్రటరీ బి విఎస్ కుమార్ కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీకి ఎక్స్ లెన్స్ సర్టిఫికెట్ ను అందజేశారు. వర్శిటీలో ఎక్కువ సార్లు రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రక్తం దాని చేసిన విద్యార్థులను వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్ తదితరులు అభినందించారు.



ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక 27వ వార్డు రాజీవ్ గృహకల్ప ఏరియా, మార్కేండేయకాలనీ నివాసితులకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా సోమవారం తాగునీటిని సరఫరా చేయించారు. తాగునీటిని సరఫరా చేసే పైపులైన్లు మరమ్మతులకు గురికావడంతో ఆయా ప్రాంతాల్లో కాలనీ నివాసితులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న నారా లోకేష్ వెంటనే స్పందించి, 'జలధార' పేరుతో రెండు తాగునీటి ట్యాంకర్లను పంపించారు.

జిఎంసి ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్‌గా జిఎంసి డిప్యూటీ కమిషనర్-2 సిహెచ్.శ్రీనివాసరావును నియమిస్తూ నగర కమిషనర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకూ జిఎంసి అదనపు కమిషనర్‌గా విధులు నిర్వహించిన పెద్దిరోజా కృష్ణాజిల్లా డిఆర్‌ఒకు బదిలీ అయిన విషయం విదితమే.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉషారాణి తదితరులు

రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లు

రావూరి శివయ్య వర్ధంతి సభలో ప్రజాశక్తి బుక్ హౌస్ పూర్వ సంపాదకులు కె.ఉషారాణి

ప్రజాశక్తి - తెనాలి

మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని, మహిళా సాధికారత పై ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ప్రజాశక్తి బుక్ హౌస్ పూర్వ సంపాదకులు కె ఉషారాణి అన్నారు. ప్రజా సంఘాలు, నాస్తిక సమాజం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కవిరాజా పార్కులోని సీనియర్ సిటిజన్స్ హాలులో నేత్రదాత రావూరి శివయ్య వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. కనపర్తి బెన్హర్ అధ్యక్షతన జరిగిన సభలో 'మహిళా సాధికారత-మహిళా రిజర్వేషన్లు-పరిశీలన' అంశంపై ఉషారాణి మాట్లాడారు. మహిళ సాధికారత అంటే మహిళా చట్టాలు సమర్థవంతంగా అమలు చేయటమేనన్నారు. దిశ, నిర్భయ వంటి చట్టాలు ఏ విధంగా అమలవుతున్నాయో చూస్తూనే ఉన్నామన్నారు. కేవలం ఎన్నికలలో లబ్ధి పొందేందుకు చేస్తున్న చట్టాలతో మహిళలకు ప్రయోజనం లేదన్నారు. మహిళ చట్టాల అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాలన్నారు. అలాగే 'భారత సాంస్కృతిక చరిత్ర-సనాతన ధర్మం' అంశంపై ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ మాట్లాడారు. సనాతన ధర్మం మూలాలను వివరించారు. సభలో దర్శి చెంచయ్య సాహితీ కృషి పై 'ఆయన జీవితమే ఒక సందేశం' పేరిట రూపొందించిన సంకలనాన్ని వక్తలు ఆవిష్కరించారు. తొలుత శివయ్య చిత్రపటానికి అతిధులు నివాళులర్పించారు. కార్యక్రమంలో రావూరి శివకృష్ణ, న్యాయవాది వై శివ నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబు ప్రసాద్, పిచ్చయ్య, మల్లెల త్రివేది, అందే శ్యామ్, డిఎస్ఎన్, సదాశివన్, వై అశోక్ తదితరులు పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో చిప్స్‌లో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు



కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ఈనెల 17, 18 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర తెలిపారు. 'క్వాలిటీ బై డిజైన్ ఏ రోడ్ మ్యాప్ ఫర్ క్వాలిటీ ఫార్మాస్యూటికల్ ప్రొడక్ట్స్' అనే అంశంపై జరిగే సదస్సుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఓపెరెంట్ ఫార్మసీ ఫెడరేషన్, ఇండియన్ ఫార్మాసూటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతుందన్నారు. దేశంలో ఫార్మారంగంలో సుశిక్షితులైన నిపుణులు హాజరవుతారన్నారు. ప్రస్తుత ఫార్మా రంగంలో ఔషధ అభివృద్ధి ప్రతి దశలోనూ ఉత్పత్తి, నాణ్యత, సమర్థత, ఆవిష్కరణలను నిర్ధారించటానికి డిజైన్ ద్వారా నాణ్యత అనేది ఒక ముఖ్యమైన ప్రక్రియగా మారిందన్నారు. కావున ఈ అంశాన్నే ప్రధాన భూమికగా సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు ఆచరణాత్మక నైపుణ్యాలు, ఫార్మా రంగంలో తాజా పోకడలపై జ్ఞానాన్ని, అందులో ఎదురయ్యే సవాళ్లను ఏకకాలంలో తెలుసుకుంటారని, అలాగే ఔషధ తయారీ ప్రక్రియలో నాణ్యత అనే అంశంపై శిక్షణ పొందుతారన్నారు.

ఆర్‌విఆర్‌లో ఇన్నోవేషన్ డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు



డాక్టర్ ప్రకాశరావుకు పూలమొక్క అందిస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

విద్యార్థులు తమ ఆవిష్కరణలను ఉత్పత్తి స్థాయికి తీసుకెళ్లినప్పుడే పూర్తి ఫలితం ఉంటుందని డేటా సెంటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐ.టి అండ్ క్లౌడ్ ఆపరే షన్స్ డైరెక్టర్ కె.వి.ఎస్. ప్రకాశరావు అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని సోమ వారం కళాశాలలో 'ఇన్నోవేషన్ డే' వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ దేశ కీర్తిని ప్రపంచానికి చాట టంలో అబ్దుల్ కలాం సృష్టించిన అద్భుతాలు, రాష్ట్రపతిగా అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్ టెక్నాలజీ, ప్రపంచాన్ని శాసించ బోతున్నాయన్నారు. ఇటీవల వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్ జరిపిన సెర్వే ద్వారా తెలిపిన నివేదిక ప్రకారం భారతదేశం ఇన్నోవేషన్స్ ఫలితాల్లో 40 స్థానంలో ఉందని తెలిపారు. రానున్న కాలంలో ఇన్నోవేషన్ అండ్ స్టార్ట్ అప్‌ల విజయాల్లో భారతదేశ ర్యాంక్ ఉన్నత స్థానంలో ఉంచేందుకు విద్యార్థులు వినూత్న ఆలోచనలతో అద్భుతాలను ఆవిష్కరించాలన్నారు. అందుకు భారత ప్రభుత్వ సంస్థ సైన్స్ అండ్ టెక్నాలజీకి అనుబంధ విభాగంగా వున్న నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు తమ కళాశాలలో డి.ఎస్.టి. స్కీం ద్వారా రూ.5 కోట్లతో ఇంక్యూబేటర్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన పిటీషన్లు పరిశీలించి సత్వరమే హేతుబద్ధంగా పరిష్కరించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్, సమగ్ర శిక్ష అడిషనల్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 152 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరిం చిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో మెప్మా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకట నారాయణ, వేణుగోపాల్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా పంచాయితీ అధికారి కేశవ రెడ్డి పాల్గొన్నారు.

కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లాలో కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు స్పందనలో అర్జీ అందచేశారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ఏవీ వీరికి అందట్లేదని, బ్యాంకులు రుణాలు ఇవ్వక పోటంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధార పడుతున్నారన్నారు. పెట్టుబడి సాయం రూ.13500 దక్కట్లేదని తెలిపారు. గుర్తింపు కార్డులు లేవని ఇ-క్రాప్ బుకింగ్‌లో నమోదు చేయకపోవటం వల్ల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ పంటలు విక్రయించుకునే అవకాశం కోల్పోయి, బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకుంటు న్నారన్నారు. దేవాదాయ ధర్మాదాయ భూములు సాగు చేస్తున్న రైతులు వేలసంఖ్యలో ఉన్నారని, 2016లో ప్రభుత్వం తెచ్చిన జిఒ 425 వల్ల ప్రతి ఏటా బహిరంగ వేలం నిర్వహిస్తూ, కౌలు రైతుల్ని బలవంతంగా సాగునుండి గెంటేయ బడుతున్నారన్నారు. అందరికీ గుర్తింపు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో నాయకులు కొల్లి రంగారెడ్డి, కిరణ్ బాబు, సూర్యనారాయణ తదితరు లున్నారు.

నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి గుంటూరు నగరాన్ని వైసిపి ప్రభుత్వం గుంటలూరుగా మార్చిందని వైసిపి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మహ్మద్ నసీర్ అన్నారు. స్థానిక పొన్నూరు రోడ్డు, కాకాని రోడ్డు, నందివెలుగు రోడ్డు, ఏటుకూరు, జిటి రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారాయన్నారు. వాహనాలు గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులు లేక పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ఆర్అండ్‌బి అధికారులకు పదేపదే చెప్పినా స్పందించ ట్లేదన్నారు. తక్షణమే స్పందించి రోడ్లకు మరమ్మ తులు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



రోడ్ల దుస్థితి ఫొటోలు ప్రదర్శిస్తున్న టిడిపి నాయకులు

వక్ఫ్ భూమిలో ఆక్రమణలు తొలగించాలి

స్థానిక రెడ్డిపాలెంలోని ఔరంగజేబు నిర్మించిన పెద్ద మసీదుకు చెందిన య.186.57 చ.గ.లలో భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణకు గురతుందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకో వాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని వక్ఫ్‌బోర్డు వైస్‌ప్రెసిడెంట్ మస్తాన్‌వలి స్పంద నలో అర్జీ అందచేశారు. రెడ్డిపాలెం లోని సర్వే నెంబర్ 234, 245, 248, 250 సర్వే నంబర్లలో భూమి అన్యాక్రాంతం అయ్యిందన్నారు. జిల్లాలో వక్ఫ్‌బోర్డు భూములు వివరాలు ఇవ్వమని సంబంధిత ఇన్‌స్పెక్టర్‌ను కోరామని, వివరాలు ఇవ్వకపోగా, ఈ విషయం గురించి ఎక్కువగా మాట్లాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. రెడ్డి పాలెంలో వక్ఫ్‌భూమి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసి అన్యా క్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, అన్యాక్రాంతం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జిఎంసి స్పందనకు 38 అర్జీలు



గుంటూరు స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో కమిషనర్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ (ఇంచార్జి) సిహెచ్.శ్రీనివాస్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని సంబంధిత అధికారులకు అందచేశారు. స్పందనలో 46, 42 డివిజన్ల కార్పొరేటర్లు బాలాజీ, శ్రీ రాంప్రసాద్ త్రాగునీటి సరఫరాపై ఫిర్యాదు చేస్తూ, టిడ్కో ఇళ్లకు నీరివ్వడం వలన నగరాలు ప్రాంతానికి సరిపడా త్రాగునీరు అందట్లేదని, గతం కంటే కూడా సరఫరా బాగా తక్కువగా ఉందని తెలుపగా, స్పందించిన నగర కమిషనర్ వెంటనే ఇంజినీరింగ్ అధికారులు నగరాలు ప్రాంతంలో త్రాగునీటి సరఫరాని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే టెండర్ వర్క్ అగ్రిమెంట్ పొంది పనులు చేపట్టని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. స్పందనలో 38 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, మేనేజర్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిశోధకులు వినూత్న కార్యక్రమాల్లో నిమగ్నమవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు




మాట్లాడుతున్న డాక్టర్ భానుప్రకాష్

దేశ సమగ్ర ప్రగతికి దోహదపడే వినూత్న కార్య క్రమాలలో పరి శోధకులు నిమగ్న మవ్వాలని హైదరాబాద్ లోని ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కే.భాను ప్రకాష్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ ఆధ్వర్యంలోని కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ యూజింగ్ ఇన్-సిలికో టూల్స్ ఫర్ కెమికల్/ బయోలాజికల్ అప్లికేషన్స్' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ ముగిసింది. వర్క్‌షాప్‌లో డాక్టర్ భానుప్రకాష్ వివిధ రకాల రసాయన మూలకాలు, వాటి స్వరూపాలు, ప్రయోజనాలు, సమాజ ప్రగతికి దోహదపడ్డ అంశాలను విద్యార్థులతో పంచుకున్నారు. 'కంప్యూటింగ్ విధానాలు, పరమాణు అంచనాలు' అనే అంశంపై మాట్లాడుతూ అణువుల లక్షణాలను అంచనా వేయడానికి గణన పద్ధతులను ఉపయోగించడం, అణువుల నిర్మాణాలు, శక్తులను అంచనా వేయడానికి కొత్త పద్ధతుల అభివృద్ధి, ఒకదానితో ఒకటి పరస్పర చర్యలు, ఇటీవల విజయాలను తెలియజేశారు. ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ డీఎల్‌వీకే ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ స్పందనకు 6 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి



అర్జీలు స్వీకరిస్తున్నడిఎఒ వెంకటస్వామి

ప్రజా సమస్యలను పరి శీలించి త్వరి తగతిన పరి ష్కరిం చేందుకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యా లయంలో సోమ వారం నిర్వహిం చిన స్పందనలో ఆరు అర్జీలు దాఖలైనట్లు కార్యాలయం సూపరిం టెం డెంట్ వెంకటస్వామి చెప్పారు. డివిజన్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు సమర్పించిన అర్జీలలో విద్యా శాఖకు సంబంధించి రెండు, రెవెన్యూ, మెప్మా, సివిల్ సప్లై, మున్సిపాలిటీకి సంబంధించి ఒక్కో అర్జీ చొప్పున దాఖలైనట్లు చెప్పారు. ఆయా అర్జీలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పంపించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.